జగిత్యాల రూరల్: కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి: పట్టణంలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత, నాయకులు

మల్లాపూర్: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు
- కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

రాయికల్: పట్టణంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

జగిత్యాల(మల్యాల)/ జగిత్యాల రూరల్/మెట్‌పల్లి/సారంగాపూర్/మల్లాపూర్/కోరుట్ల/కోరుట్ల రూరల్/రాయికల్/మేడిపల్లి/కొడిమ్యాల/కథలాపూర్/ధర్మపురి, జూలై 24: జిల్లా వ్యాప్తంగా బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఆలయాల్లో పూజలు నిర్వహించి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. కాగా, జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పార్టీ పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక-ప్రవీణ్, వైస్ చైర్మన్ ఆసిఫ్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి కేసరిబాబు, నాయకులు ఆనందరావు, వొల్లెం మల్లేశం, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మల్యాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రావు, కో-ఆప్షన్ సభ్యుడు అజారొద్దీన్, నాయకులు కోటేశ్వరరావు, దశరథం, దేవరాజం, నర్సయ్య, సురేశ్, సంజీవ్, త్రినాథ్, రాజేందర్, తిరుపతిగౌడ్, సత్యం, నర్సింహారెడ్డి, రవి, చిన్న బుచ్చయ్య, రంజిత్, తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ, మారు సాయిరెడ్డి, ఒజ్జెల బుచ్చిరెడ్డి, ఆకుల ప్రవీణ్, పీసు తిరుపతి రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, పురుషోత్తం, తేజ, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం పెంబట్లలోని శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి, బీర్‌పూర్ మండలంలోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయాల్లో కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా ఆలయాల ఆవరణలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ నాయకులు సాగి సత్యం రావు, బల్మురి నారాయణ రావు, తేలు రాజు, బండారి వెంకటేశ్, కొంగరి లింగారెడ్డి, అత్తినేని నరేశ్, బాదినేని రవి, రవీందర్, శీలం లింగన్న, గడ్డమీది రాంచంద్రం, నారపాక రవీందర్, అకినపెల్లి సిద్ధు, బైరవేని శ్రీనివాస్, తొడుసం మల్కు, రాజశేఖర్, సదాల సంజీవ్, అంబారావు, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. వేడుకల్లో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు రాంరెడ్డి, మల్లేశ్‌యాదవ్, జీవన్‌రెడ్డి, రాకేశ్, లక్ష్మణ్, నరేశ్, రాజేశ్వర్, రవీందర్, రాజేశ్, ప్రేమ్, రాజన్న, సతీశ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఫహీమ్, బట్టు సునీల్, అన్వర్, జాల వినోద్, అతిక్, చిత్తరి ఆనంద్, భూపెల్లి నగేశ్, యాటం కృష్ణ, గెల్లె గంగాధర్, రహీంపాషా, వాసిక్ ఉర్ రహ్మాన్, అర్బాజ్, అమేర్, వాజిద్, శ్రీనివాసరావు, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు అచ్చ చంద్రశేఖర్, సుధీర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రాల్లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు అజిత్‌రావు, శ్రీనివాస్‌రావు, సాగర్, దాస్, కృష్ణ, రమేశ్‌రెడ్డి, అభిలాష్, గంగారెడ్డి, మధుకర్‌రావు, ఆనంద్‌కుమార్, రాజేందర్, భూమేశ్‌గౌడ్, నర్సయ్య, ప్రభాకర్, సురేందర్‌రావు, గంగాధర్, రాజు, రెడ్డి, రాజేశం, గాజీపాషా, భూమేశ్, లక్ష్మీనారాయణ, నరేశ్, అన్సర్, వంశీ, బాబుగౌడ్, హరీశ్, మహేశ్, నవీన్, గంగారాజు తదితరులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని వర్తక సంఘ భవనంలో నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జాదవ్ అశ్విని, నాయకులు కాంతారావు, శ్రీధర్ రెడ్డి, అనిల్, రామ్మూర్తి, మహేశ్ గౌడ్, సత్యనారాయణ, సాయికుమార్, మహేందర్, బాబా, ప్రసాద్, రాజేందర్ గౌడ్, మల్లేశ్ యాదవ్, వేణు, నాగరాజు, సురేందర్ నాయక్, లింగన్ గౌడ్, ఉదయశ్రీ, సోహెల్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, నాయకులు కొత్తూరి స్వామి, అంకం రాజేశం, పర్లపల్లి ఆనందం, రత్నాకర్, గుంటి తిరుపతి, పెద్ది బీరయ్య, బైరి వెంకటి, మొగిలి రాకేశ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు గుండారపు గంగాధర్, నాంపెల్లి లింబాద్రి, గంగం గంగారెడ్డి, ఎండీ రఫీ, బొమ్మ రాజేశం, ఎల్ల రాజు, మల్లేశ్, ముస్కరి కిరణ్, రాయికంటి శేఖర్, తీరుజానీ, వెంకటేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన వేడుకల్లో మండల కోఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకుడు నేమూరి నరేశ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ తీగల రవీందర్‌రెడ్డి, ఎర్దండి మాజీ ఉపసర్పంచ్ శేఖర్, నాయకులు పిట్టల వంశీ, సుంకెం రాజశేఖర్, పడాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు. ధర్మపురి మండలం బుగ్గారంలోని అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మేడిపల్లి: భీమారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డికి కేక్ తినిపిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి: బుగ్గారంలో కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కోరుట్ల: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒకరికొకరు కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ సంస్థ పద్మ పూజిత ఫైనాన్స్ & వీల్స్ మార్ట్ కరీంనగర్‌లో పని చేయుటకు ఇంటర్/ITI/డిప్లొమా/డిగ్రీ చదువుకున్న యువకులకు ఉద్యోగాలు. జీతం: (13 వేలు-16 వేలు వరకు), పెర్ఫార్మెన్స్, ఇన్సెంటివ్స్, నాన్-లోకల్స్ కోసం వసతి, బోనస్, మెడికల్ ఇన్సూరెన్స్ కలదు. 1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-(M), 2) సేల్స్ కౌంటర్ క్యాషియర్-(M), 3) కలెక్షన్ లైన్ ఎగ్జిక్యూటివ్స్-(M), 4) కలెక్షన్ లైన్ కో-ఆర్డినేషన్ ఎగ్జిక్యూటివ్-(M). 2 వీలర్ షోరూమ్ లేదా ఆటో ఫైనాన్స్ ఫీల్డ్‌లో Exp. ఉన్న అభ్యర్థులకు అవకాశం కలదు. వయస్సు: 20-35 సం||ల వారు. ఇంటర్వ్యూ తేది: 26 జూలై, 2024. అడ్రస్: వీల్స్ మార్ట్, D.No. 8-7-336/A, RK ధమాకా సేల్ ప్రక్కన, ICICI బ్యాంక్ దగ్గర, కోతిరాంపూర్ నుండి కమాన్ రోడ్, కోతిరాంపూర్, కరీంనగర్, సంప్రదించండి: 8977939475 / 9154271244.
NT-325771

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

సారంగాపూర్, జూలై 24: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనందరావు పేర్కొన్నారు. సారంగాపూర్ మండలం అర్పల్లి, రంగపేట, బీర్‌పూర్ మండలం బీర్‌పూర్, తుంగూర్, కొల్వాయి, నర్సింహులపల్లి, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో పీఆర్‌టీయూ నాయకులు గోవర్ధన ప్రసాద్, వీరబత్తిని రాజగోపాల్, అనిల్ కుమార్, మానేరు శంకరయ్య, సంగ శ్రీధర్, కుమారస్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కోరుట్ల, జూలై 24: ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు ఆగస్టు 31లోగా, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ లేదా ఏదైనా ప్రొఫెషనల్ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అక్టోబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు https://scholarship.gov.in/ లేదా హెల్ప్ లైన్ నంబర్ 01206619540, హెల్ప్ డెస్క్ @ndp.gov inలో మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు. బీడీ కార్మిక సంఘం నేతలు ఎన్నం రాధ, మౌలానా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సమీర్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్, జూలై 24: గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ముత్యంపేట గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారి ఇండ్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, మండల వైద్యాధికారి వాహిని, సీహెచ్‌వో రాంమోహన్, సిబ్బంది ఉన్నారు.

## కోరుట్లలో ఇంటింటా జ్వర సర్వే

కోరుట్ల, జూలై 24: పట్టణంలోని మూడో వార్డులో బుధవారం వైద్య సిబ్బంది ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇక్కడ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ఆశ కార్యకర్త మమత ఉన్నారు.

## గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా రమేశ్

మల్లాపూర్, జూలై 24: మండలంలోని రేగుంట గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మోతే రమేశ్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కాటిపల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా వేములవాడ దేవరాజం, కోశాధికారిగా కత్తి నరేశ్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన

కోరుట్ల, జూలై 24: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవీఐ శ్రీనివాస్ ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డిపో మేనేజర్ మనోహర్, డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

కథలాపూర్, జూలై 24: దూలూర్‌లోని పంట పొలాలను పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, ఏవో, ఏఈవోలు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాస్త్రవేత్తలు రజినీకాంత్, బలరాం, మధుకర్, స్వాతి, శ్వేత, ఏవో యోగితా, ఏఈవోలు వైష్ణవి, వినీత, సుష్మశ్రీ, శేఖర్, ఫమీనా పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం

జగిత్యాల రూరల్, జూలై 24: గ్రామాగ్రామాన ఎమ్మార్పీస్, అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంగారం సూచించారు. పట్టణంలో బుధవారం ఎమ్మార్పీఎస్ పట్టణాధ్యక్షుడు బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

## మెరుగైన వైద్యసేవలందించాలని: కలెక్టర్

మెట్‌పల్లి: ప్రభుత్వ దవాఖానలో రోగి కేసు షీట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

మెట్‌పల్లి, జూలై 24: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలను బుధవారం ఆయన సందర్శించారు. దవాఖానలోని పలు వార్డుల్లో కలియ తిరిగి, రోజువారీగా ఓపీలు, ఇన్‌పేషెంట్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్యసేవలు, అత్యవసర విభాగం, ఐసీయూ, సీటి స్కాన్, ఎక్స్‌రే కేంద్రాలు, రికార్డులను పరిశీలించారు. రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించడంతో పాటు వంట గదిని, ఆహార పదార్థాలు, సామగ్రిని స్వయంగా పరిశీలించారు. దవాఖానలో ఆవరణలో పారిశుద్ధ్యం నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 24 గంటల వ్యవధిలో చెత్తాచెదారం, పనికిరాని స్క్రాప్‌ను తొలగించాలని శానిటేషన్ ఇన్‌చార్జిని ఆదేశించారు. జాతీయ ఆరోగ్యమిషన్ పథకం కింద మంజూరైన రూ.7.5 కోట్ల వ్యయంతో చేపట్టిన నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్న విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించారు. బిల్లులు రావడం లేదని చెప్పడంతో సంబంధిత విభాగం ఎండీతో మాట్లాడి బిల్లులు ఇప్పించేలా చూస్తానని, పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అలాగే, కలెక్టర్ సత్యప్రసాద్‌ను దవాఖానలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కలిసి తమకు మూడు, నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని విన్నవించారు. సంబంధిత ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి త్వరగా వేతనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, తహసీల్దార్ శేఖర్, మున్సిపల్ కమిషనర్ మోహన్, సూపరింటెండెంట్ డా. సాజిద్ అహ్మద్, డా. అమరేశ్వర్ తదితరులున్నారు. కాగా, కలెక్టర్ సత్యప్రసాద్ వస్తున్నాడని ముందుగానే సమాచారం తెలియడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. ఉదయం 11 నుంచి 12 గంటల్లోపు దవాఖాన నుంచి వెళ్లిపోయిన వైద్యులు ఒక్కొక్కరుగా తిరిగి పరుగెత్తుకువచ్చారు. రోగుల (ఇన్‌పేషెంట్) వార్డులో అప్పటికప్పుడు తెల్లటి బెడ్‌షీట్లను వేయించారు. రోగుల సహాయలకు అందించే భోజనం, అల్పాహారం మెనూ వివరాలను బోర్డుపై రాయించారు. ఇవి చూసి పలువురు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు.

## లబ్ధిదారులను గుర్తించాలి

జగిత్యాల, జూలై 24: ఆగస్టు 15 నాటికి రూ. 50 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ బీ సత్య ప్రసాద్ ఎస్ఈఆర్పీ, మెప్మా బృందాలను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం మహిళా శక్తి పథకం కింద రుణాల మంజూరుపై యూనియన్ బ్యాంక్ ఆర్‌ఎం అరుణ సవితా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, ఎస్ఈఆర్పీ, మెప్మా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఏజీఎం శివకోటయ్య, డీఆర్డీవో సంపత్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే, ధరూర్‌లోని డంప్ యార్డు, టీఆర్‌నగర్‌లోని ఎనిమల్ కేర్ సెంటర్‌ను ఆర్డీవో మధుసూదన్‌తో కలిసి కలెక్టర్ బీ సత్యప్రసాద్ పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్టు

మెట్‌పల్లి, జూలై 24: ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లిలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరిని మెట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిరంజన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రియదర్శిని కాలనీలో ఈనెల 12న తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బుధవారం సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ చిరంజీవి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన బీడీ కాలనీకి చెందిన శ్రీరామ్‌శివసాగర్, కట్ట మల్లేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. వీరు ప్రియదర్శిని కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. కాగా, శ్రీరామ్‌శివసాగర్ ఇబ్రహీంపట్నం శివారులో గత సెప్టెంబర్ 22న ఓ మహిళను కత్తితో బెదిరించి మెడలో నుంచి బంగారు గొలుసును అపహరించిన కేసులోనూ నిందితుడిగా ఉన్నాడు. నిందితుల నుంచి రూ. 4 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి, మెజిస్ట్రేట్ ఆదేశాలతో జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులకు అవగాహన

జగిత్యాల టౌన్, జూలై 24: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, షీటీం సభ్యులు వివిధ చట్టాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ అశ్విని, షీ టీం ఏఎస్ఐ ఎంవీహెచ్ బేగ్, ప్రిన్సిపాల్ అలియా మక్సుద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొట్టాల తిరుపతి రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు స్వప్న, ఎం హేమశ్రీ, గౌతమి, మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం అధికారి సౌజన్య, పోలీసు కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## వీరమ్మ బోనాలు

జగిత్యాల టౌన్, జూలై 24: పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వీరమ్మ బోనాలు చేశారు. మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పట్టణంలోని కొత్తబస్టాండ్ నుంచి టవర్‌సర్కిల్ మీదుగా చింతకుంట చెరువు సమీపంలోని వీరమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల బదిలీ

రాయికల్, జూలై 24: మండలంలో పని చేస్తున్న 11 మంది కార్యదర్శులు బదిలీ అయినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. ధర్మాజీపేట కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మేడిపల్లి మండలం వెంకట్రావుపల్లికి, ఇటిక్యాల కార్యదర్శి రాజేశ్ కుమ్మరిపల్లికి, వడ్డలింగాపూర్ కార్యదర్శి కవిత శ్రీరామ్‌నగర్‌కు, శ్రీరామ్‌నగర్ కార్యదర్శి రమ్యకృష్ణ ఆలూరుకు, కట్కాపూర్ కార్యదర్శి రాజేశ్‌కుమార్ ఇటిక్యాలకు, ఆలూరు కార్యదర్శి రాజశ్రీ కట్కాపూర్‌కు, కుమ్మరిపల్లి కార్యదర్శి గీతారాణి దావనపల్లికి, అల్లీపూర్ కార్యదర్శి రాజేశ్ కొత్తపేటకు, జగన్నాథపూర్ కార్యదర్శి అశోక్ మల్లాపూర్ మండలం చిట్టాపూర్‌కు, దావనపల్లి కార్యదర్శి విజయ్ మేడిపల్లి మండలం రంగాపూర్‌కు, కొత్తపేట కార్యదర్శి మౌనిక జగన్నాథపూర్ గ్రామానికి బదిలీ అయినట్లు పేర్కొన్నారు.

## కలెక్టర్‌కు వినతి

జగిత్యాల టౌన్, జూలై 24: జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ సీటైప్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి బుధవారం కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బీజేపీ నాయకులు గోపాల్, అనిల్‌కుమార్, లక్ష్మి, కాలనీవాసులు ఉన్నారు.

## పోచమ్మ బోనాలు

కోరుట్ల, జూలై 24: పట్టణంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలు చేశారు. అలాగే, సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో కూడా బోనాల వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## జిల్లాకు వర్ష సూచన

జగిత్యాల టౌన్, జూలై 24: జిల్లాలో రాగల ఐదు రోజుల్లో ఓ మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానం సాంకేతిక అధికారి శ్రీలక్ష్మి తెలిపారు. పగటి ఉష్ణోగ్రత 25 నుంచి 30 డిగ్రీల సెల్సీయస్ నమోదు కాగా, రాత్రి ఉష్ణోగ్రత 21 నుంచి 30 డిగ్రీల సెల్సియస్ నమోదు కానున్నట్లు పేర్కొన్నారు. గాలిలో తేమ 75 నుంచి 92 శాతం వరకు నమోదవుతుందని వివరించారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

సారంగాపూర్, జూలై 24: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. లక్ష వరకు రుణమాఫీ వర్తింపజేయాలని మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బీర్‌పూర్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో రేషన్‌కార్డు, ఇతర కారణాలతో రుణ మాఫీ కాని రైతులు సుమారు 800 మంది ఉన్నారని, అందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్, లింగన్న, రాంచంద్రం, నారపాక రవీందర్, సిద్ధు, శ్రీనివాస్, తొడుసం మల్కు, రాజశేఖర్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్టేటస్ పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు

జగిత్యాల(మల్యాల), జూలై 24: ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలతో ఫోన్‌లో స్టేటస్ పెట్టిన మల్యాల మండలం రామన్నపేటకు చెందిన తీపిరెడ్డి కిషన్ రెడ్డి పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఇక్కడ బీజేపీ మండలాధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి, నాయకులు మల్లేశం, సురేశ్, చక్రం గౌడ్, బొడిగె సురేశ్, చందు, గుండెటి గంగారాం ఉన్నారు.

## పంట రుణ మంజూరు పత్రాలు అందజేత

కొడిమ్యాల, జూలై 24: కొడిమ్యాల సింగిల్ విండో పరిధిలో 20 మంది రైతులకు మంజూరైన పంట రుణాలకు సంబంధించి పత్రాలను బుధవారం సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు అందజేశారు. సీఈవో గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

- కోరుట్ల మండలం సంగెం గ్రామంలో విషాదం

కోరుట్ల రూరల్, జూలై 24: హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కోరుట్ల మండలం సంగెం గ్రామానికి చెందిన పొత్కూరి హర్షవర్ధన్‌రెడ్డి (22) మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హర్షవర్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. మంగళవారం రాత్రి స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు మిత్రులతో కలిసి బైక్‌పై వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో పోచారం-నారపల్లి వద్ద రహదారిపై బైక్ అదుపుతప్పి ఇనుప కంచెకు ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

జగిత్యాల రూరల్, జూలై 24: మండలంలోని మోరపెల్లి గ్రామానికి చెందిన ఇరుగదిండ్ల రాజయ్య (48) బుధవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇరుగదిండ్ల రాజయ్య, ఇరుగదిండ్ల గణేశ్ తాటిపెల్లి శివారులోని ఒర్రెలో చేపలు పట్టేందుకు వెళ్లారు. ఓ రైతు వ్యవసాయ బావి కరెంట్ మోటార్ నుంచి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఒర్రెలో చేపలు పట్టారు. చేపలు పట్టడం పూర్తి కాగానే రాజయ్య వైరు మడతపెడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు షాక్ వచ్చి మృతి చెందాడు. రాజయ్య కుమారుడు రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## గురుకులాల కార్యదర్శికి వినతి

కోరుట్ల, జూలై 24: పట్టణంలోని అల్లమయ్య గుట్ట టీజీడబ్ల్యూఆర్ఏసీ బీఎస్సీ అగ్రికల్చరల్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం హైదరాబాద్‌లో గురుకులాల కార్యదర్శికి వినతి పత్రం అందించినట్లు పేరెంట్స్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సమస్యలపై కార్యదర్శి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఈత చెట్లు నరికి వేసిన వ్యక్తిపై ఫిర్యాదు

జగిత్యాల రూరల్, జూలై 24: జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలో ఎస్సారెస్పీ భూమిలో నాటిన 150 ఈత చెట్లను నరికివేసిన పత్తిరెడ్డి తిరుపతి రెడ్డిపై బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎంపీడీవో రమాదేవి ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

సారంగాపూర్, జూలై 24: మండలంలోని అర్పల్లి గ్రామానికి చెందిన గెంటే మల్లయ్య-గంగవ్వ దంపతులు బుధవారం ద్విచక్ర వాహనంపై ధర్మపురికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మల్లయ్య కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ అధికారి అహ్మద్ పేర్కొన్నారు.

## ఇంటర్‌లో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

మేడిపల్లి, జూలై 24: జగిత్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2024-05 విద్యా సంవత్సరంలో మిగిలినసీట్ల భర్తీకి ఈ నెల 26న చింతకుంట (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్-కరీంనగర్)లోని బాలిక జూనియర్ కళాశాలలో బాలికలకు, ఈ నెల 27న పెద్దపల్లి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలిక జూనియర్ కళాశాలలో బాలురకు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటామని గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయాధికారి వెంకటేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2024 వరకు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగ

మారుతీనగర్, జూలై 24: మెట్‌పల్లి పట్టణ శివారులోని మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగ బుధవారం ప్రారంభమైంది. మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గంగపుత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి గొల్లెండ్లతో డప్పు చప్పుళ్ల మధ్య ఆషాఢ బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు, గంగపుత్ర సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 24: పట్టణంలోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలకు సంబంధించిన చట్టాలు, కొత్త చట్టాలు, తదితర అంశాలపై సీనియర్ అడ్వకేట్ బెత్తపు లక్ష్మణ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డబ్బు లక్ష్మారెడ్డి అవగాహన కల్పించారు. జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేశ్, సీడీపీవోలు వాణిశ్రీ, నర్సింగారాణి, వీరలక్ష్మి, సాధికారత కేంద్రం టీమ్ సభ్యులు అశ్విని, గౌతమి, స్వప్న, హేమశ్రీ, దివ్యాంగుల శాఖ ఎఫ్‌ఆర్వో కొండయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

ధర్మపురి, జూలై 24: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి అనుబంధ ఆలయం రామలింగేశ్వరాలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పురోహితులు సంతోశ్‌కుమార్, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.